క్లుప్తంగా

జాతీయ సదస్సుకు గౌరీ నాయుడుకు ఆహ్వానం



పిఠాపురం: పట్టణానికి చెందిన రచయిత, రాచకొండ నరసింహశర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కో ఆర్డినేటర్ కిలారి గౌరీ నాయుడు జాతీయ సదస్సుకు హాజరు కానున్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, కేంద్రీయ హిందీ సంస్థాన్, సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల సంయుక్తంగా విశాఖ పట్నంలో సోమ, మంగళవారాల్లో ఈ సదస్సు నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన 'తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల సాహిత్య కృషి' అనే అంశంపై ప్రసంగం, పత్ర సమర్పణ చేస్తారు. ఈ మేరకు సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ షైజీ, సదస్సు కన్వీనర్ పీకే జయలక్ష్మి నుంచి తనకు ఆహ్వానం అందిందని గౌరీ నాయుడు తెలిపారు. ఆయన ఇప్పటి వరకూ సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాలపై 35 అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో ప్రసంగాలు, పత్ర సమర్పణలు చేశారు. విశాఖ సదస్సులో అభ్యుదయ గీతాలు కూడా ఆలపిస్తానని ఆయన తెలిపారు. సుప్రసిద్ధ తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలైన విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డి, రావూరి భరద్వాజ్ రచనలపై నిర్వహిస్తున్న ఈ జాతీయ సదస్సుకు గౌరీ నాయుడుకు ఆహ్వానం రావడంపై వివిధ సాహితీ సంస్థల కార్యవర్గ సభ్యులు, కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు.

జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

కొత్తపల్లి: ఢిల్లీలో జరగబోయే ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ 11వ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు గొడుగు సత్యనారాయణ కోరారు. స్థానికంగా శనివారం మహాసభ కరపత్రాలను కార్మికులకు పంపిణీ చేశారు. ర్యాలి నిర్వహించి ఈ సభలు ఈ నెల 24 నుంచి 26 వరకూ జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘ జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు, లిబరేషన్ పార్టీ సభ్యులు లోవకుమారి, బొండు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మతల్లి జాతర ప్రారంభం

ప్రత్తిపాడు: గ్రామంలో వేంచేసిన సత్తెమ్మతల్లి అమ్మవారి 46వ జాతర మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక రాజుగారి వీధిలోని ఆలయానికి అమ్మవారిని కొత్తపేట నుంచి కంఠస్ఫూర్తి వంశీకులు మేళతాళాలు, బాజా భజంత్రీల నడుమ తీసుకువచ్చారు. అమ్మవారి ఆలయంలో గద్దెపై ప్రతిష్ఠించి పిలిపే ఉత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రికి జి.రాగంపేటకు చెందిన కుండల సూరిబాబు బృందంతో వెంకన్నబాబు కథ ప్రదర్శించారు.

సాంస్కృతిక ప్రదర్శనలు

సత్తెమ్మతల్లి జాతరను పురస్కరించుకుని ఐదు రోజుల పాటు తిరనాళ్లు నిర్వహిస్తారు. పొద్దుపోతే చాలు సాంస్కృతిక ప్రదర్శనలతో అమ్మవారి ఆలయం వద్ద సందడి నెలకొంటుంది. దీనిలో భాగంగా ఆదివారం రాత్రి షణ్ముఖి నాట్య మండలి వారితో శ్రీరామాంజనేయ యుద్ధం, సత్యహరిశ్చంద్ర నాటకాలు ప్రదర్శిస్తారు. 3వ తేదీ రాత్రి నాట్య విభావరి, పూలగరగ సంబరం, 4వ తేదీ రాత్రి శ్రీసత్య ఆర్కెస్ట్రా సంగీత విభావరి, చివరి రోజు 5వ తేదీ బుధవారం బాణసంచా కాల్పులు, తీన్‌మార్ వాయిద్యాల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా సాగనంపుతారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692

కొత్తపల్లి మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు

కొత్తపల్లి:

అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211
అమరవల్లి	9603221139
కొత్తపల్లి	99517307454
కుతుకుడుమిల్లి	7382541185
మూలపేట	8520884631
నాగులపల్లి-1,2	9573988008
పొన్నాడ-1	9182201374
పొన్నాడ-2	8179709758
రమణక్కపేట	9603219368
శ్రీరాంపురం	9603219368
ఉప్పాడ-1	9959218940
ఉప్పాడ-2, 3	7901016867
ఉప్పాడ-4	9866866439
వాకతిప్ప	9533535365
యండలపల్లి-1	9398426606
యండపల్లి-2	9573252965

ప్రజారోగ్యం పెద్ద సమస్య

- పట్టణం పెరిగినా వసతులు అంతంతే
- వంద మంది కార్మికులతో నెట్టుకొస్తున్న వైనం
- జనాభా ప్రాతిపదికన 300 మంది అవసరం
- విరిగిన చెత్త ట్రాక్టర్లు.. అరకొరగా చీపుర్లు..
- ఇదీ కూటమి పాలనలో పెద్దాపురం ప్రగతి



చెత్త సేకరిస్తుండగా విరిగిన ట్రాక్టర్ చక్రాలు (ఫైల్)

పెద్దాపురం: పట్టణ విస్తీర్ణం పెరుగుతోంది. ప్రజలు, వారి ద్వారా వచ్చే పన్నులు సైతం బాగానే పెరుగుతున్నాయి. కానీ అందుకు తగ్గట్టు కార్మికులు పెరగకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే తాండవిస్తోంది. అంతే కాదు వారికి అవసరమైన వాహనాలు సైతం మరమ్మతులకు గురవడమే తప్ప బాగుకు నోచుకోకపోవడం శోచనీయం. 15 ఏళ్ల కిందట మున్సిపల్ కార్మికులు 225 నుంచి 150 మంది వరకు ఉంటే ప్రస్తుతం వంద మందికి మాత్రమే పరిమితమయ్యారు. జనాభా ప్రతిపాదికన చూస్తే సుమారు 250 నుంచి 300 మంది కార్మికుల ఆవశ్యకత ఉంది.

పాత ట్రాక్టర్లతో తిప్పలు

కార్మికులు పని చేయాలంటే కనీస సౌకర్యాలు ఉండాలి. చీపుర్లు సైతం కార్మికులే తెచ్చుకోవాల్సిన పరిస్థితి. చెత్త తీసుకువెళ్లే ట్రాక్టర్ల చక్రాలు విరిగిపోయి ఇతర భాగాలు పాడవడంతో కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు.

లక్షల్లో ఆయిల్ ఖర్చు

మున్సిపాలిటీకి పారిశుధ్య పనుల అవసరాలకు కేవలం నాలుగు ట్రాక్టర్లే పనిచేస్తుండడం గమనార్హం. అవి కూడా మరమ్మతులకు గురికావడంతో నిర్వహణలో భాగంగా ఏడాదికి సుమారు రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షలు ఖర్చవుతోందని, దీనిపై దృష్టి సారించాలని కౌన్సిలర్లు అధికారులకు వివరించారు. నిర్వహణ వ్యయం ఎక్కువవుతున్న దృష్ట్యా కొత్త వాహనాల కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని పారిశుధ్య సిబ్బంది కోరుతున్నారు.

కూటమి వచ్చాకే ఇబ్బందులు



కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని పూర్తిగా విస్మరించారు. ప్రజలు చెల్లిస్తున్న పన్నుల నుంచి పారిశుధ్యానికి అవసరమైన కార్మికులను, వసతులను పెంచాలి.

– తాడి కస్తూరి, సామాజిక కార్యకర్త, నాగంపేట, పెద్దాపురం

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు



పట్టణంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపడుతున్నాం. పూర్తి స్థాయిలో సిబ్బంది నియమాకం ప్రభుత్వ నిర్ణయం. వాహనాల ఇబ్బందులు వాస్తవమే. త్వరలోనే చర్యలు తీసుకుంటాం. సిబ్బంది పెంపు ప్రభుత్వం దృష్టిలో ఉంది. – కేవీ పద్మావతి, మున్సిపల్ కమిషనర్, పెద్దాపురం

పెళ్లికి పెద్ద పీట...!



ఆకట్టుకుంటున్న పెళ్లి పీట, రోలు, రోకలి

పిఠాపురం: మాఘమాసం ముంచుకొచ్చింది మూడు ముళ్లకు తెరతీసింది. దీంతో పెళ్లి సామగ్రి సిద్ధమవుతోంది. కొత్తపల్లి మండలం ఉప్పాడలో ఒక వడ్రంగి రెక్కతో తయారు చేసిన పెళ్లిళ్లలో తప్పనిసరిగా ఉపయోగించే పెళ్లి పీట, రోలు, రోకళ్ల పెళ్లికళను తెచ్చాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవడంతో వీటికి డిమాండ్ పెరిగింది. సాధారణంగా ఇళ్లల్లో ఉండే రాతి రోలు, చెక్కతో చేసిన రోకళ్లను వాడుతుంటారు. కాని ప్రస్తుతం యంత్రాలు అందుబాటులోకి రావడంతో రాతి పరికరాలు వాడకం తగ్గి పోవడంతో ప్రస్తుతం అద్దెకు తెచ్చే పరికరాలతో పెళ్లి తంతు నడిపిస్తున్నారు.

సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పిఠాపురం: గతంలో అమలయ్యే అన్ని సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బుల్లిరాణికి విజ్ఞప్తి చేశారు. శనివారం పిఠాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ హాలులో భవన నిర్మాణ అన్ని కార్మిక సంఘాలతో నిర్వహించిన సమావేశానికి హాజరైన ఆమెకు కార్మిక సంఘాల నాయకులు తమ సమస్యలు వివరించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం వెల్ఫేర్ బోర్డులో నమోదైన ప్రతి కార్మికుడు గుర్తింపు కార్డు తీసుకొని రెన్యువల్స్ చేయించుకోవాలని సంక్షేమ పథకాలు ఒకటో రెండో అమలయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటున్నట్లు ఆమె కార్మికులకు తెలిపారు. అయితే వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ చేసి పెండింగ్లో ఉన్న క్లైములు వెంటనే విడుదల చేయాలని గతంలో ఏవైతే సంక్షేమ పథకాలు అమలయ్యావో అవి ఇప్పుడు అమలు చేయాలని కార్మిక సంఘాల నాయకులు ఆమెకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వానికి తెలియజేయాలని నాయకులు ఆమెకు వివరించారు. కార్మికులందరూ రెన్యువల్స్ చేయించుకునే విధంగా తాము చూస్తామని సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకోవాలని ఆమెకు నాయకులు వివరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కె.చిన్న, పి.చిరంజీవి, కొయ్యల రమణ, ఎం.సత్తిబాబు, సీహెచ్ సాంబశివ, జి.సత్యనారాయణ, రామన్నరాజు, వై.శివ తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు



పొన్నాడలో బషీర్ బీబీ ఆలయం వద్ద ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్

కొత్తపల్లి: బషీర్‌బీబీ ఉరుసు ఉత్సవాల్లో భారీగా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని పిఠాపురం సీఐ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పొన్నాడలో ఉన్న బషీర్‌బీబీ(బంగారు పాప) దర్గా వద్ద జరగనున్న ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలు శుక్రవారం నుంచి ఆదివారం వరకూ 3 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో ఆలయం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ఉత్సవాల్లో ముఖ్యంగా ఆదివారం జరిగే గంధోత్సవం ఎంతో కీలకమైందన్నారు. ఈ ఉత్సవాలకు కొత్తపల్లి, పిఠాపురం, పిఠాపురం రూరల్, గొల్లప్రోలు మండలాల నుంచి సుమారు 100 మంది సిబ్బందితో భారీగా బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులు తమ పిల్లలను జాగ్రత్తగా గమనించుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపించినా పోలీసులకు వెంటనే సమాచారాన్ని అందజేయాలి. దర్గా వద్ద పోలీస్ కంట్రోలు రూం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భకులు పోలీసులకు సహకరించాలి. ఆయన వెంట ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు పందిరిరాట



సామర్లకోట పంచారామ క్షేత్రంలో పందిరిరాట ముహూర్తం

సామర్లకోట: ఈనెల 24 నుంచి స్థానిక పంచారామ క్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి శనివారం సాయంత్రం పందిరిరాట వేశారు. 24 నుంచి మార్చి ఒకటో తేది వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 24వ తేదీ రాత్రి స్వామి వారి కల్యాణం, 26న మహాశివరాత్రి, 27న రథోత్సవం, ఒకటిన స్వామి వారి శ్రీపుష్పయాగోత్సవం నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల నిర్వహణకు పనులు ప్రారంభించేలా పందిరిరాట వేశారు. కార్యక్రమంలో ఈఓ బళ్ల నీలకంఠం, ఉత్సవ కమిటీ చైర్మన్ కంటే బాబు, ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వరరావు, ఆలయ అర్చకులు వేమూరి సోమేశ్వరశర్మ, సన్నిధిరాజు వెంకటరమణ, చెరుకూరి రాంబాబు, కొంతేటి భీమేశ్వరశర్మ పాల్గొన్నారు.

ఉప్పాడలో కల్తీ డీజిల్ కలకలం



ఉప్పాడలోని పెట్రోలు బంకు వద్ద ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

- సముద్రం మధ్యలో ఆగిపోయిన బోట్లు
- పెట్రోల్ బంకు వద్ద మత్స్యకారుల ఆందోళన

కొత్తపల్లి: ఉప్పాడ కోనపాపపేట బీచ్ రోడ్డులో అమీనాబాద్ సమీపంలో ఉన్న పెట్రోలు బంకులో వేటకు వెళ్లిన మత్స్యకారులకు కల్తీ డీజిల్ విక్రయించడంపై శనివారం రాత్రి పెట్రోలు బంకు వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో హెచ్‌పీ పెట్రోలు బంకు వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. లక్షల రూపాయలు విలువచేసే బోట్లకు కల్తీ డీజిల్ విక్రయించడం వలన సముద్రంలో ఏ ప్రమాదం జరిగినా బాధ్యులెవరంటూ మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు చిన్న, చిన్నబ్బాయిలు మాట్లాడుతూ తమకు సంబంధించిన రెండు బోట్లకు ఈ బంకు నుంచే డీజిల్‌ను కొనుగోలు చేడయం జరిగిందన్నారు. ఒక్కసారిగా సముద్రం మధ్యలో ఇంజిన్లు ఆగిపోయాయన్నారు. తమ ఇంజిన్లలో వేసిన డీజిల్‌లో నీరు కలిసిపోవడం వలన బోట్లు నిలిచిపోయాయన్నారు. తోటి మత్స్యకారుల బోట్ల సహాయంతో తీరానికి చేరినట్లు వారు తెలిపారు. ఇటువంటి కల్తీ డీజిల్‌ను విక్రయించి మత్స్యకారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యజమానులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కూడా పలుమార్లు ఇదే సంఘటనలు చేటుచేసుకున్నాయన్నారు. దీనిపై బంకు యజమానిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

పర్యాటకాభివృద్ధికి చర్యలు

- మంత్రి కందుల దుర్గేష్



భాస్కర్‌నగర్‌లో కల్యాణ మండపాన్ని ప్రారంభించిన మంత్రి దుర్గేష్,ఎమ్మెల్యే

సామర్లకోట: రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఆ శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం స్థానిక భాస్కర్‌నగర్‌లో చోడిశెట్టి పద్మారావు, కోటేశ్వరి దంపతులు నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన, స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యరక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు స్థానిక పంచారామ క్షేత్రం వద్ద అసంపూర్తిగా ఉన్న భక్తుల విశ్రాంతి భవనాన్ని మంత్రి పరిశీలించారు. దీనిలో భాగంగా స్థానిక శ్రీభీమేశ్వర అన్నదాన ట్రస్టులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక పంచారామ క్షేత్రం విశ్రాంతి భవనం అభివృద్ధి చెందితే భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన సమీక్ష ద్వారా రూ.28 వేల కోట్ల పెట్టుబడితో ఎంఓయూ (మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్)లు చేసుకున్నామని, వీటి ద్వారా 2,567 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కొడా చైర్మన్ తుమ్మల బాబు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విత్తనాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మాండవ్య నారాయణుని పట్టించుకోరూ..

అన్నవరం ఈఓకు ట్రస్టుబోర్డు సభ్యుల వినతి

సామర్లకోట: స్థానిక గోదావరి నదీతీరంలోని మాండవ్యనారాయణస్వామి ఆలయానికి రంగులు వేయించాలని ట్రస్టు బోర్డు సభ్యురాలు నేతల వెంకటలక్ష్మి, కౌన్సిలర్ నేతల హరిబాబు అన్నవరం దేవస్థాన ఈఓ విళ్ల సుబ్బారావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సాయంత్రం హరిబాబు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మాండవ్యనారాయణస్వామి ఆలయంలో తరుచూ దొంగతనాలు జరుగుతున్నాయని, వీటికి సంబంధించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు రంగులు వేయించాలని కోరినట్టు తెలిపారు. ఎంతో పవిత్రమైన విష్ణు ఆలయంగా మాండవ్యనారాయణ స్వామి ఆలయానికి పేరు ఉందన్నారు. అటువంటి ఆలయానికి భక్తుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమార రామ భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులు మాండవ్యనారాయణస్వామిని దర్శించుకునేలా ప్రచారం జరగాలన్నారు.

కుంభమేళాకు 30 మంది పయనం



సామర్లకోట నుంచి కుంభమేళాకు బయలుదేరిన భక్తులు

సామర్లకోట: ప్రయోగలో కుంభమేళాకు సామర్లకోటకు చెందిన 30 మంది భక్తుల బృందం స్థానిక రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరారు. ప్రయోగలో రద్దీ ఎక్కువగా ఉన్నదని భక్తులు తమ యాత్రలను వాయిదా వేసుకోవాలని హెచ్చరికలు వచ్చినా భక్తులు ప్రయాణానికి సిద్ధమయ్యారు. సామర్లకోట నుంచి పూరి జగన్నాథస్వామి, ఉత్తర ప్రదేశ్‌లోని కాశీవిశ్వేశ్వర స్వామి, ప్రయోగలోని కుంభమేళా, అనంతరం అయోధ్యలో రామమందిరాన్ని దర్శించుకోనున్నట్టు భక్త బృందం నాయకులు తెలిపారు.

వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



మీడియా సమావేశంలో వెంకన్న బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

గోకవరం: మండలంలోని తంటికొండ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి 65వ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర తెలిపారు. గోకవరం ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 3న ప్రారంభమై 9వ తేదీ వరకూ జరుగుతాయన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తుల కోసం మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేశామన్నారు. గోకవరం నుంచి తంటికొండ రోడ్డు నిర్మాణ పనులు, కొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణ పనులు పూర్తి కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలతో పాటు పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం స్వామివారి బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దాసరి సీతారామయ్య, గండిపూడి శ్రీధర్, బద్దిరెడ్డి దామోదర్, చింతల నాగు, తోట వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

భూముల మార్కెట్ విలువలపై గందరగోళం

కాకినాడ లీగల్: భూముల మార్కెట్ విలువలు శనివారం నుంచి పెరిగాయి. పెరిగిన మార్కెట్ విలువల ఆన్‌లైన్‌లో కొత్త భూముల ధరలు నమోదు చేసినప్పటికీ కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పాత భూముల ధరలు వస్తున్నాయి. అందులో భాగంగా కార్పొరేషన్లలో, మున్సిపాలిటీల్లో డోర్ నెంబర్ల ప్రకారం మార్కెట్ విలువలు ఉంటాయి. డోర్ నెంబర్ల ప్రకారం ఉన్న మార్కెట్ విలువలు కొత్తవి నమోదైనప్పటికీ కొన్ని ప్రాంతాలకు సంబంధించి పాత మార్కెట్ విలువలు రావడంతో శనివారం రిజిస్ట్రేషన్లు చేయలేదు. రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వచ్చిన క్రయ, విక్రయదారులు ఇబ్బంది పడ్డారు. భూముల మార్కెట్ విలువలు పెరిగిన మొదటిరోజు బ్యాంక్ తనఖా రిజిస్ట్రేషన్లు, తనఖా విడుదల రిజిస్ట్రేషన్లు జరిగాయి.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీహరిరాజు

- పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు

ఏలేశ్వరం: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు సూచించారు. పట్టణంలోని భాష్యం స్కూల్ ఆవరణలో శనివారం నిర్వహించిన ఇంట్రా సబ్‌జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఏలేశ్వరంతో పాటు తుని, పిఠాపురం, సామర్లకోట, జగ్గంపేట పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలపై శ్రద్ధ చూపాలన్నారు. క్రీడల ద్వారా గెలుపుఓటములను సమానంగా స్వీకరించే తత్వం ఏర్పడుతుందన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ గొల్లపల్లి అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అలవాటు చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్యారమ్స్, చెస్ పోటీలు నిర్వహించారు. తొలుత డీఎస్పీ శ్రీహరిరాజు విద్యార్థులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఐ సూర్యఅప్పారావు, ఎస్సై రామలింగేశ్వరరావు, తుని, పిఠాపురం, జగ్గంపేట బ్రాంచిల ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్, వేణు, సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి వైభవ వేంకటేశ్వరుని దివ్య కల్యాణ మహోత్సవం



వైభవ వేంకటేశ్వరస్వామి

కాకినాడ: కాకినాడ సాంబమూర్తి నగర్‌లోని వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుంచి బుధవారం వరకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ దివ్యక్షేత్రాన్ని స్థాపించి ఏడాది పూర్తయిన సందర్భంగా మాఘశుద్ధ చవితి నుంచి మాఘ శుద్ధ అష్టమి వరకు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. పంచరాత్ర ఆగమానుసారం ఆలయ ప్రతిష్టాపనాచార్యులు గోపినంబాల హయగ్రీవ శేషసూర్యనారాయణాచార్యులు, ఆలయ అర్చకులు పొందూరు సీతారామానుజాచార్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

ఘనంగా శ్రీవారి జపయజ్ఞం

బోట్‌క్లబ్: స్థానిక దూసర్లపూడివారి వీధిలోని భోగిగణపతి పీఠంలో శ్రీవారి సేవాసమాజం ఆధ్వర్యంలో 70వ జపయజ్ఞ పారాయణ శనివారం వైభవంగా జరిగింది. ఉదయం విష్ణు సహస్రపారాయణతో రాజ్యలక్ష్మీ సమేత భావన్నారాయణస్వామిని ఆరాధించారు. పంచ భావనారాయణ క్షేత్రాల్లో మాహావిష్ణువుని దర్శించడం మాఘఫల వైశిష్ట్యం అన్నారు.

మనలోని చెడే భూతాలు.. ధైర్యమే దైవం

- ఆకట్టుకున్న భూతకాలం నాటకం
- ఉత్కంఠగా తిలకించిన నగర ప్రజలు



భూతకాలం నాటకంలోని ఒక సన్నివేశం

బోట్‌క్లబ్: హైదరాబాద్‌కు చెందిన గోవాడ క్రియేషన్స్ బృందం ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక దంటు కళాక్షేత్రంలో ప్రదర్శించిన భూతకాలం నాటకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. మనలోని అత్యాశ, కోరిక, చెడులే మన భూతాలని, మనలోని ధైర్యమే దైవమని చాటిచెబుతూ ప్రదర్శించిన నాటికలోని సన్నివేశాలు ఆద్యంతం ఆహూతులను ఆలోచింపజేశాయి. సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ నాటకాన్ని నగర ప్రజలు ఉత్కంఠగా తిలకించారు. దీంతో దంటు కళాక్షేత్రం ప్రేక్షకులతో కిక్కిరిసిపోయింది. గోవాడ వెంకట్ దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ నాటకం రచయిత దివాకర్ బాబు. తొలుత కళాక్షేత్రం గౌరవ సలహాదారుగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందిన డీవీఎస్ శర్మ, ప్రముఖ సంగీత దర్శకులు జి.సర్వేశ్వరరావు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కళాక్షేత్రం అధ్యక్షులు దంటు భాస్కరరావు మాట్లాడుతూ శర్మ దంటూ కళాక్షేత్రానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. హార్మోనిస్ట్‌గా, దర్శకునిగా జి.సర్వేశ్వరరావు కళామతల్లికి ఎంతగానో సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాక్షేత్రం కార్యవర్గ సభ్యులు వైఎస్ఎన్ మూర్తి, ఎం.ప్రభుదాసు, ముంజులూరి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.